ప్రజాశక్తి
మంగళవారం 14 నవంబర్ 2023 | 5 | అనంతపురం

విజయవాడ బస్సును జెండా ఊపి ప్రారంభిస్తున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

# ఉప'కుల'పతులెవరో..?

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం

జెఎన్‌టియు

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

విశ్వవిద్యాలయాల ఉపకులపతులెవరన్నది సర్వత్రా చర్చ నడుస్తోంది. ఇది వరకున్న వారికే ప్రాధాన్యతనిస్తారా లేక కొత్త సామాజిక తరగతులపై వైపు మొగ్గు చూపుతున్నారా అన్నది ఆసక్తికరంగా మారింది. జిల్లా పరిధిలో శ్రీ కృష్ణదేవరాయ, అనంతపురం జెఎన్‌టియు రెండు చోట్ల నూతన వైస్ ఛాన్సలర్ల ఎంపికకు సెర్చ్ కమిటీలు వేశారు. ఇప్పటికే రేసులోనున్న వారు దరఖాస్తులు చేసుకున్నారు. వీరిలో ఎవరిని కమిటీ ఎంపిక చేస్తుందన్నది చర్చ నడుస్తోంది. కమిటీ మూడు పేర్లు ఎంపిక చేస్తే అందులో ఒకరిని గవర్నర్ ఎంపిక చేస్తారు. ఈ మూడు పేర్లు ఎంపికను సెర్చ్ కమిటీ పూర్తి చేస్తుంది. ఇందులో ప్రధానంగా ఏ సామాజిక తరగతికి ప్రాధాన్యత కల్పిస్తుందన్న చర్చ నడుస్తోంది. అనంతపురం జెఎన్‌టియు వైస్ ఛాన్సలరు రంగజనార్ధన్ పదవీకాలం ఈనెల 24వ తేదీతో ముగియనుంది. శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరుకు సంబంధించి పదవీకాలం జనవరితో ముగియనుంది. ఈ నేపథ్యంలో కొత్త వారి ఎంపికలో ఏ సామాజిక తరగతికి ప్రాధాన్యత లభిస్తుందన్నది చర్చ నడుస్తోంది. ఇంతక మునుపున్న వైస్ ఛాన్సలరు రంగ జనార్ధన్ బిసి కాగా, శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలరు రామకృష్ణారెడ్డి ఓసి. ఈ ఇద్దరు కూడా మరోమారు రేసులోనున్నట్టు సమాచారం. కాగా శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయానికి సంబంధించి పాలనలో అనేక ఆరోపణలొచ్చాయి. విద్యార్థి సంఘాలు వైస్ ఛాన్సలరు నిర్ణయాలకు వ్యతిరేకంగా ఆందోళనలు సైతం నిర్వహించాయి. అర్హతపైనే అనేక సందేహాలూ ఆయనపై ఉన్నాయి. దీంతో ఆయనకు మరోమారు అవకాశం లభిస్తుందా లేదా అన్న సందేహాలూ నెలకొన్నాయి. ఈయన కాకుండా బిసిలు అక్కడ రేసులోనున్నట్టు తెలుస్తోంది. ఇక అనంతపురం

## రేసులో నిలిచేదెవరో...

జెఎన్‌టియుకు సంబంధించి ప్రస్తుత విసి రంగ జానర్ధన్ కూడా రేసులోనున్నారు. ఆయనున్న ఈ కాలంలో వివాదాలకు చోటు లేకుండా సాఫీగా పాలన సాగింది. అందరినీ చాలా వరకు సమన్వయం చేసుకుని వెళ్లారు. దీంతో ఈసారి ఆయనకు ప్రాధాన్యత లభిస్తుందా లేక కొత్త వారివైపు మొగ్గు చూపుతారా అన్నది చూడాల్సుంది. జెఎన్‌టియు పరిధిలో ఇద్దరు బిసిలు, ఒక ఎస్సీ, ఒకరు ఓసి నుంచి బరిలోనున్నట్లు తెలుస్తోంది. అందరూ స్థానికంగానున్న వారుకాగా, ఒకరు బయటి వారు ఉన్నట్టు సమాచారం. ఇందులో ఏ సామాజిక తరగతికి ప్రాధాన్యత కల్పిస్తారా అన్నది చర్చ నడుస్తోంది. రేసులోనున్న వారు వారివారి మార్గాల్లో ప్రయత్నాలు ముమ్మరం చేస్తున్నారు. జిల్లాకు సంబంధించిన అధికారులే ఉన్నత స్థాయిలో కూడా ఉండటంతో వారి ద్వారా ప్రయత్నాలు మరింత ముమ్మరంగా సాగుతున్నాయి. ముఖ్య నేతలను ప్రసన్నం చేసుకునేందుకు మరికొంత మంది ప్రయత్నాలు చేస్తున్నారు. ఈసారి సామాజిక మార్పు జరుగుతుందా లేక పాత సామాజిక తరగతికే ప్రాధాన్యత కల్పిస్తారా అన్నది కూడా ఆసక్తికరంగా మారింది. రొటేషన్‌లో మార్పులు చేస్తే ఇప్పుడు పాత వారికి నిరాశే ఎదురయ్యే అవకాశముంది. ఇదే సమయంలో విద్యాబోధన సిబ్బంది నియామకాలు నడుస్తున్నాయి. ఈ రెండింటి నడుమ విశ్వవిద్యాలయాలు హాట్‌టాపిక్‌గా మారాయి. ఒకవైపు విద్యాబోధన నియామకాలు, మరోవైపు వైస్ ఛాన్సలరు నియామకాలతో విశ్వవిద్యాలయాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

## అసమానతలు లేని సమగ్రాభివృద్ధి జరగాలి

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్

ప్రజాశక్తి- అనంతపురం కలెక్టరేట్

రాష్ట్రంలో అసమానతలు లేని అభివృద్ధి జరగాలని ఆ మేరకు ప్రభుత్వాలు ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ పేర్కొన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభకు సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల నేతలు తరలివెళ్లారు. సిపిఎం 1వ నగర కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విజయవాడ బస్‌ను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వి.రాంభూపాల్ జెండా ఊపి ప్రారంభించారు. ఇందిరానగర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన వి.రాంభూపాల్ మాట్లాడుతూ అసమానతలు లేని సమగ్ర అభివృద్ధి జరగాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా ప్రణాళికను రూపొందించి ప్రజలను చైతన్యం చేస్తూ రాష్ట్ర వ్యాప్తంగా మూడు ప్రజారక్షణ భేరి బస్సు యాత్రలను నిర్వహించామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు అన్ని తరగతులను ప్రజలను చైతన్యం చేస్తూ ఈ నెల 15న భారీ బహిరంగ సభను విజయవాడలో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ బహిరంగ సభకు సిపిఎం అఖిల భారత ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, పొలిట్ బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు హాజరవుతున్నారని అన్నారు. జిల్లా నుంచి వందల మంది బహిరంగ సభకు వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర 1వ కమిటీ కార్యదర్శి వి.రామిరెడ్డి, నాయకులు ప్రకాష్, వలి, జీవ, వెంకటనారాయణ, వెంకటేష్, సురేష్, వన్నూరప్ప, లాలమ్మ, షమీమ్, శంషాద్, మున్నీ, మాబీ తదితరులు పాల్గొన్నారు.

## నేడు టిడిపి, జనసేన పార్టీల సమన్వయ కమిటీ సమావేశం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీల సమన్వయ కమిటి సమావేశం నేడు నగరంలోని శ్రీసెవెన్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే, టిడిపి అనంతపురం అర్బన్ నియోజకవర్గం ఇన్‌చార్జి వైకుంఠం ప్రభాకర్ చౌదరి అన్నారు. సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంగళవారం ఉదయం 10.30 నిర్వహిస్తున్న సమన్వయ కమిటి సమావేశానికి సభ్యులు, మాజీ కార్పొరేటర్లు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, యూనిట్ ఇన్‌చార్జిలు, క్లస్టర్ పరిశీలకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు హాజరు కావాలన్నారు. కోరారు.

## మురుగు పారదు.. దోమలు చావవు..

### వెంకటాపురం దళితవాడలో నిలిచిన మురుగు రోగాల బారిన పడుతున్న ప్రజలు

ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం

మండలంలోని వెంకటాపురం గ్రామపంచాయతీ దళితవాడలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. దీంతో మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమలు వృద్ధి చెందుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దోమల కారణంగా రోగాల భారిన పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికే అనేకమంది ఆసుపత్రుల పాలయ్యారన్నారు. మరికొంతమంది ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడని అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి దళితవాడలో డ్రెయినేజీ వ్యవస్థను మెరుగు పరిచి మురుగు నీరును సక్రమంగా వెళ్లేలా చూడాలని కోరుతున్నారు. లేనిపక్షంలో ఆందోళన చేయాల్సి వస్తుందని హెచ్చరిస్తున్నారు.

వెంకటాపురం దళితవాడలో స్తంభించిన మురికి కాలువ

## టిడిపితోనే కుమ్మర్ల అభివృద్ధి

కుమ్మర్ల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న కుమ్మర శాలివాహన సాధికార సమితి నాయకులు

అనంతపురం కలెక్టరేట్ :

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంతోనే కుమ్మర్ల అభివృద్ధి సాధ్యమవుతుందని రాష్ట్ర కుమ్మర శాలివాహన సాధికార సమితి కన్వీనర్ మదనపు పోతులయ్య అన్నారు. సోమవారం కుమ్మర శాలివాహన సాధాకర సమితి ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని కుమ్మరలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ప్రోత్సహకాలు అందుతున్నాయా అని అడుగగా అందడం లేదన్నారు. త్వరలోనే టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని అప్పుడు కుమ్మర్ల అభివృద్ధి జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుమ్మర శాలివాహన సాదికార సమితి అనంతపురం పార్లమెంట్ కన్వీనర్ కే.ప్రదీప్ కుమార్, హిందూపురం పార్లమెంట్ కన్వీనర్ భాను కోట రామాంజనేయులు, సభ్యులు కే.ఓబుళపతి, బొమ్మల సూరి, కురుగుంట రామాంజనేయులు, ముట్టాల గోవిందు, సోమశేఖర్ సుబ్బమ్మ, లక్ష్మీదేవి, వెంకట లక్ష్మి, రామేశ్వరిదేవి, నరసాపురం లక్ష్మి, లలిత, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## అక్కడ సర్పంచి.. ఇక్కడ మెకానిక్..!

### జీవనోపాధి కోసం మెకానిక్ పని చేస్తున్న గ్రామప్రథమ పౌరుడు

**ఆనాటి కాలంలో సర్పంచి అంటే గ్రామపెద్దగానూ, ఊరికి దిక్కుగాను భావించేవారు. అయితే నేటి కాలంలో సర్పంచుల పరిస్థితి దారుణంగా తయారైంది. ఎంతో వ్యవప్రయాసలకు ఓర్చి సర్పంచి ఎన్నికల్లో గెలుపొందిన వీరిని గ్రామంలో పట్టించుకునే వారే కరువయ్యారు. ఆర్థికంగా చితికిపోయి జీవనోపాధి కోసం ఉన్న ఊరిని వదిలి మరో మండలానికి కుటుంబంతో సహా వలస వచ్చి చిన్నచిన్న పనులు చేసుకుని జీవించే పరిస్థితి వాటిల్లింది. అందుకు ఉదాహరణ మడకశిర మండలం మెలవాయి గ్రామ పంచాయతీ సర్పంచి రంగనాథ్ ఉదంతం.**

ట్రాక్టర్ రిపేరీ చేస్తున్న రంగనాథ్

ప్రజాశక్తి- పరిగి

మడకశిర మండలంలో మెలవాయి పంచాయతీకి చెందిన దళిత రంగనాథ్ మెకానిక్. తన కుటుంబపోషణ నిమిత్తం కర్నాటక ప్రాంతంలో మెకానిక్‌గా పనిచేస్తూ జీవనం సాగించేవాడు. ఈ నేపథ్యంలో ఆయనకు తన స్వంత పంచాయతీ అయిన మెలవాయిలో మంచి సంబంధాలు ఉండేవి. 2021 స్థానికసంస్థల ఎన్నికల్లో మెలవాయి పంచాయతీ స్థానం ఎస్సీకి రిజర్వు అయింది. దీంతో రంగనాథ్ తనతోటి మిత్రులు, బంధువుల సూచనలతో గ్రామ సర్పంచిగా వైసిపి మద్దతుతో ఎన్నికల్లో పోటీ చేశాడు. ఉత్సాహవంతుడు, చురుకైన వాడైన రంగనాథ్ సర్పంచిగా విజయం సాధిస్తే పంచాయతీకి తనవంతు సేవ చేస్తారని పంచాయతీ ఓటర్లు భావించారు. దీంతో ఆయనను సర్పంచిగా ఎన్నుకున్నారు. తనమీద ఎంతో నమ్మకం పెట్టుకున్న పంచాయతీ ప్రజలకు నిస్వార్థంగా సేవ చేయాలని రంగనాథ్ భావించాడు. ఇక్కడే కథ అడ్డం తిరిగింది. గ్రామ పంచాయతీ అభివృద్ధికి తగినన్ని నిధులు విడుదల కాలేదు. గ్రామ పంచాయతీలో ఎద్దైనా పనిచేయాలంటే నిధులు సమస్య నెలకొంది. సర్పంచి ఎన్నికల సమయంలో తనవద్ద ఉన్న సొమ్ముతో పాటు వేలాది రూపాయలు ఖర్చు చేసిన రంగనాథ్ పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. పంచాయతీ అభివృద్ధికి సేవచేయడం అటుంచి తన కుటుంబాన్ని పోషించుకోలేని పరిస్థితి ఏర్పడింది. దీంతో రంగనాథ్ తన అక్కవారి గ్రామమైన పరిగికి కుటుంబంతో సహా వలస వచ్చాడు. ఇక్కడే ట్రాక్టర్ మెకానిక్‌గా పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈసందర్భంగా రంగనాథ్ మాట్లాడుతూ కర్నాటకలో ట్రాక్టర్ వాహన మెకానిక్ గా పనిచేస్తూ 2021 పంచాయతీ ఎన్నికల్లో వైసీపీ మద్దతుగా సర్పంచిగా పోటీ చేసి 836 ఓట్ల మెజార్టీతో గెలుపొందానన్నారు. అయితే గత మూడేళ్లుగా గ్రామంలో అభివృద్ధి పనులు జరగలేదన్నారు. ప్రజా సమస్యలు సైతం పరిష్కారం కాలేదన్నారు. ఇటీవల గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం రూ. 20 లక్షలు గ్రామ పంచాయతీకి కేటాయించిందన్నారు. అయితే పనుల నిర్వహణకు గుత్తేదారులు ముందుకు రాలేదన్నారు. పార్టీ కోసం ఎంతో కష్టపడుతున్నానని ఎమ్మెల్యే కూడా తమను గుర్తిస్తున్నాడని అన్నారు. పంచాయతీ అభివృద్ధి చెందాలంటే ప్రభుత్వ నిధులు ఎప్పటికప్పుడు వస్తే సమస్యలు తీరుతాయని అభిప్రాయపడ్డారు. జగన్మోహన్ రెడ్డి గుర్తించి పంచాయతీ నిధులను ఆయా గ్రామాలకు కేటాయించే విధంగా చొరవ చూపాలని అన్నారు. కర్నాటక ప్రాంతంలో జీవనోపాధి పొందుతున్న తాను ప్రజా సేవ చేసేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచిగా పోటీ చేసి గెలిచినప్పటికీ ప్రజాసేవ చేయాలన్న కోరిక తీరలేదని వాపోయారు. ఎన్నికల్లో వేల రూపాయల ఖర్చు చేసి గెలుపొందిన రంగనాథ్‌కు ప్రజా సేవ చేయడం మాట అటుంచి ఆయన భవిష్యత్తుకే హామీ లేకపోవడం బాధాకరమనిఏ సర్పంచికి ఇలాంటి పరిస్థితి రాకూడదని పరిగివాసులు వ్యాఖ్యానిస్తున్నారు.

ట్రాక్టర్ గ్యారేజీ వద్ద సర్పంచి రంగనాథ్

## రెడ్ వాలంటీర్ల కవాతు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

అసమానతలు లేని రాష్ట్ర అభివృద్ధి జరగాలని సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 15న విజయవాడలో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సిపిఎం ఆధ్వర్యంలో రెడ్ షర్ట్ వాలంటీర్‌ల కవాతు నిర్వహించారు. సోమవారం కృష్ణకళామందిరం నుంచి టవర్‌క్లాక్ సర్కిల్, సప్తగిరి సర్కిల్, శ్రీకంఠం సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా కృష్ణకళామందిర్ వరకు రెడ్ కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాలరంగయ్య, ఓ.నల్లప్ప, ఎస్.నాగేంద్ర కుమార్, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, ఎం.నాగమణి, వై.వెంకటనారాయణ, నగర నాయకులు ప్రకాష్ రెడ్డి, బాలకష్ణ, నరసింహారెడ్డి, పరమేష్, సిద్దు, శివా, వరలక్ష్మి, ఎటిఎం.నాగరాజు, ముత్తు, నాగేంద్ర, గిరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విజయవాడ బహిరంగ సభను జయప్రదం చేద్దామని తెలిపారు. రాష్ట్రంలో విభజన హామీలు అమలు చేయకుండా అధికార, ప్రతిపక్ష పార్టీలు బిజెపి కనుసన్నలలో పాలన కొనసాగుతున్నాయని విమర్శించారు. రాష్ట్రానికి బిజెపి తీరని ద్రోహం చేసిందని, రాష్ట్రానికి ఇచ్చిన హామీలు అమలు చేయలేదన్నారు. వ్యవసాయము, విద్య, వైద్యం, మౌలిక సదుపాయాలు, ఉపాధి, సామాజిక తరగతులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారని తెలిపారు. పాలకుల విధానాల ఎండబెట్టడానికి, రాష్ట్రంలో భవిష్యత్తులో ప్రజల ముందుకు ప్రజా ప్రణాళికను తీసుకొని రావడానికి ఈ నెల 15న జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు.

నగరంలో కవాతు నిర్వహిస్తున్న రెడ్ వాలీంటర్లు

## పుట్లూరు మండలంలో వరుస చోరీలు

### బెంబేలెత్తుతున్న ప్రజలు, రైతులు

ప్రజాశక్తి-పుట్లూరు

మండలంలో జరుగుతున్న వరుస చోరీలతో అటు రైతులు.. ఇటు ప్రజలు బెంబేలెత్తుతున్నారు. మండల కేంద్రంతోపాటు మండలవ్యాప్తంగా పలు ఇళ్లల్లో గుర్తు తెలియని వ్యక్తులు చోరీలకు పాల్పడుతున్నారు. మరోవైపు రైతుల తోటల్లో డ్రిప్పు పైపులు, విద్యుత్‌వైర్లు, మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లలోని వైర్లను దోచుకెళ్తున్నారు. వరుసగా చోరీలు జరుగుతుండటంతో రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు. ఆదివారం రాత్రి మండల కేంద్రానికి చెందిన బాలమ్మ ఇంట్లో ఆదివారం రాత్రి గుర్తు తెలియని దుండగులు రూ.30వేల నగదును చోరీ చేసినట్లు బాధితురాలు వాపోయింది. మరోవైపు మూడు నెలల నుంచి వ్యవసాయ పొలాల వద్ద కేబుల్ వైర్లు, డ్రిప్పు వైర్లతో పాటు ట్రాన్స్‌ఫార్మర్లలోని వైర్లు చోరీకి గురవుతున్నాయి. అలాగే ఇళ్లల్లోకి చొరబడి బంగారు, వెండి నగలతోపాటు నగదును దోచుకెళ్తున్నారు. నెల రోజుల క్రితం పుట్లూరులో పట్టపగలే 16 తులాల బంగారు, రూ.40 వేల నగదు, బాలాపూర్ గ్రామంలో రూ.53 వేల నగదుతోపాటు పుట్లూరు, కడవకల్లు, కందికాపుల, మడ్డిపల్లి తదితర గ్రామాలలోని పొలాల్లో ఉన్న కేబుల్ వైర్లు, డ్రిప్‌వైర్లతోపాటు, చింతకుంట సమీపంలోని పొలం వద్ద ఉన్న ఆటోలోని టైర్లు, డెక్కులు, పుట్లూరు రైతు పొలంలో రెండు మోటార్ల కేబుల్ వైరు, గోపురాజుపల్లి గ్రామంలోని పెద్దన్న ఇంట్లో 2 తులాలు బంగారం, రూ.30 వేల నగదు చోరీకి గురైంది. వారానికి ఒకసారి మండలంలో ఎక్కడ ఒకచోట చోరీలు జరుగుతుండటంతో రైతులు, ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మరోవైపు చోరీలు జరగకుండా చూడాల్సిన పోలీసులు పట్టించుకున్న పాపానపోలేది. దీనికితోడు పోలీస్‌స్టేషన్‌లో సివిల్ పంచాయితీలు చేసుకుంటూ కాలం గడుపుతున్నారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా పోలీసులు స్పందించి చోరీలను అరికట్టాలని, లేనిపక్షంలో ప్రజలు, రైతులు మరింత నష్టపోయే ప్రమాదం ఉందని వాపోతున్నారు.

చోరీ జరిగిన ఇంటిని పరిశీలిస్తున్న పోలీసులు

ప్రజాశక్తి
www.prajasakti.com



## ప్రజాశక్తి వార్తకు స్పందన

# జాతీయ రహదారిపై పైప్‌లైన్ మరమ్మతులు

**ప్రజాశక్తి-బుక్కరాయసముద్రం**

'దిష్టిబొమ్మ కాదు.. ప్రమాద సూచిక' అని ప్రజాశక్తి దినపత్రికలో వచ్చిన కథనానికి ఎట్టకేలకూ అధికారులు స్పందించారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రం సమీపంలోని అనంతపురం-తాడిపత్రి ప్రధాన రహదారిపై ఓ ఊరగాయ ఫ్యాక్టరీ వద్ద పైపులైన్‌కు లీకేజీ అయ్యి గోతి ఏర్పడింది. దీంతో ప్రమాదాలు సంభవిస్తామని భయపడిన స్థానికులు ఓ కర్రకు సంచిపట్ట వేసి దిష్టిబొమ్మ మాదిరిగా ప్రమాద సూచిక ఏర్పాటు చేశారు. దీంతో 'దిష్టిబొమ్మ కాదు.. ప్రమాద సూచిక' అని ప్రజాశక్తి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఇందుకు స్పందించిన అధికారులు పైప్‌లైన్ మరమ్మతులు చేయడంతోపాటు గుంతను పూడ్చి ప్రమాద సూచికను తీసివేశారు. దీంతో స్థానికులు ప్రజాశక్తికి కృతజ్ఞతలు తెలిపారు.

పైప్‌లైన్ మర్మతులు చేస్తున్న జెసిబి

# వైసిపివి మోసపూరిత హామీలు

## సెల్ఫీ ఛాలెంజీలో మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

**ప్రజాశక్తి-రాయదుర్గం**

మోసపూరిత హామీలో వైసిపి ప్రభుత్వం నెట్టుకొస్తోందని మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు విమర్శించారు. తన 50 వారాల సెల్ఫీ ఛాలెంజిలో భాగంగా గుమ్మఘట్ట మండలం, గొనభావి గ్రామంలో టిడిపి పాలనలో రైతులకు రాయితీపై మంజూరు చేసిన ట్రాక్టర్ల వద్ద సోమవారం సెల్ఫీ వీడియో తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పాలనలో వ్యవసాయాన్ని యాంత్రీకరించాలన్న సదాలోచనతో చంద్రబాబు హయాంలో సబ్సిడీతో ట్రాక్టర్లను అందించామన్నారు. ముఖ్యంగా నియోజవర్గంలో 'రైతు రథం' పథకం ద్వారా దాదాపు 200 మంది రైతులకు ట్రాక్టర్లను పంపిణీ చేశామన్నారు. ఒక్కో ట్రాక్టరుపై రూ.1.50లక్షల సబ్సిడీతో దాదాపుగా రూ.3 కోట్ల సాయం అందించామన్నారు. విప్ కాపు రామచంద్రారెడ్డి నాలుగున్నరేళ్లలో ఎంతమందికి సబ్సిడీ ట్రాక్టర్లను మంజూరు చేయించాడో చెప్పాలని నిలదీశారు. అన్నదాతను ఆదుకోవాలనే శ్రద్ధ, రైతుకు చేదోడు వాదోడుగా నిలవాలన్న ఆతృత వైసిపి ప్రభుత్వానికి లేదన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం రైతుకు అందించిన రాయితీ పథకాలన్ని వైసిపి ప్రభుత్వం రద్దు చేసి రైతాంగానికి తీవ్ర అన్యాయం చేసిందన్నారు. ప్రభుత్వం నుంచి అందాల్సిన సాయం అందక రైతులు తీవ్ర ఆందోళన గురవుతున్నారన్నారు. వ్యవసాయాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టివేసిన జగన్మోహన్ రెడ్డి రైతుద్రోహిగా మిగిలిపోతాడని ధ్వజమెత్తారు.

సెల్ఫీ తీసుకుంటున్న మాజీమంత్రి కాలవ శ్రీనివాసులు

# 15న బాలసాహిత్య వెబ్‌నార్

**ప్రజాశక్తి-అనంతపురం**

నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 15వ తేదీన బాలసాహిత్య వెబినార్ నిర్వహిస్తుంచనున్నట్లు సిఇఒ గుత్తా హరిసర్వోత్తమనాయుడు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతిఏటా నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకూ ప్రపంచవ్యాప్తంగా అంతర్జాతీయ బాలలహక్కుల వారోత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో నల్లాని రాజేశ్వరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంతర్జాల వేదిక జూమ్ ద్వారా సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ వెబినార్లకు జూమ్ లింక్ మీటింగ్ ఐ.డి. : 924 929 6048, పాస్ వర్డ్ : 12345678 ద్వారా పాల్గొని బాలల హక్కుల పరిరక్షణకు మద్దతును తెలియజేయాలని కోరారు. 'నేటి తెలుగు బాలసాహిత్య విస్తరణ' అనే అంశంపై బుధవారం సాయంత్రం 6 గంటల నుంచి వెబినార్ ఉంటుందన్నారు. అలాగే శుక్రవారం 'బాలల హక్కులు - చట్టాలు - సామాజిక బాధ్యత'పై వెబినార్ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా భారత ప్రభుత్వ 'రాజ్య మహిళా సమ్మాన్' అవార్డు గ్రహీత, ఫౌండేషన్ ఛైర్‌పర్సన్ నల్లాని రాజేశ్వరి వ్యవహరిస్తారన్నారు. అలాగే ప్రఖ్యాత గజల్ గాయకులు, ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షులు గజల్ శ్రీనివాస్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, బాలసాహిత్య పరిషత్ అధ్యక్షులు చొక్కాపు వెంకటరమణ ముఖ్య అతిథులుగా, విశిష్ట అతిథులుగా కేంద్రసాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, బాలసాహిత్య పరిషత్ ప్రధాన కార్యదర్శి దాసరి వెంకటరమణ, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, నేషనల్ బుక్ ట్రస్ట్ తెలుగు సంపాదకులు డా. పత్తిపాక మోహన్, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డి.కె.చదువుల బాబు హాజరుకానున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు.

## నేటి నుంచి ఉచిత వైద్యశిబిరం

**అనంతపురం :** నగరంలోని పాత రజనీ బార్‌లో ఉన్న ప్రియా ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈనెల 14, 15, 16వ తేదీల్లో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు ఆసుపత్రి అధినేత డాక్టర్ ఉదయ్‌కుమార్ సోమవారం ప్రకటనలో తెలిపారు. ప్రపంచ డయాబెటిస్ దినోత్సవం సందర్భంగా మూడు రోజులపాటు ఉదయం 7 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ ప్రజల సౌకర్యార్థం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఉచిత డయాబెటిక్ స్క్రీనింగ్ ద్వారా బ్లడ్ షుగర్, బిపి, బిఎంఐ డాక్టర్ కన్సల్టేషన్ ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. అంతేకాకుండా ఆసుపత్రి ప్రారంభోత్సవం ప్రపంచ డయాబెటిస్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రూ.2వేల విలువజేసే పూర్తి డయాబెటిక్ ప్యాకేజీని కేవలం రూ.799కు అందించనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్నిజిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

**మహారాజశ్రీ అడిషినల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టు, అనంతపురము.**

I.A. 125/2023 O.S. 61/2023 మరియు O.S. 61/2023

Between:-

J.C. చలపతి మరియు ఇతరులు -వాది

V/s

J. వెంకటేశులు మరియు ఇతరులు -ప్రతివాదులు

1) J. వెంకటేశులు S/o లేట్ J. చిన్న వెంకటేశులు
2) J. శ్రీనివాసులు S/o. లేట్ J. చిన్న వెంకటేశులు
3) J. లక్ష్మీనారాయణ S/o. లేట్ J. చిన్న వెంకటేశులు
4) J. వెంకట రత్నమ్మ W/o. A. రామాంజినేయులు
పై అందరిది D.No. 20/294, అంఖారపు వీధి, ఓల్డ్‌టౌన్, అనంతపురము.
6) D. సిద్దా రెడ్డి S/o. శివారెడ్డి
బండి ఆత్మకూరు (Vg & M) కర్నూలు జిల్లా.

పై పిటీషను మరియు దావాలోని 1 నుండి 4 మరియు 6వ ప్రతివాదులు కోర్టులో హాజరు నిమిత్తవ 23-11-2023వ తేది నాటికి వాయిదా వేసినారు. కావున మీరు స్వయంగా కానీ లేదా వకీలు ద్వారా కానీ హాజరై అక్షేపణలు వున్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కాని యెడల పిటీషన్/దావా మీ పరోక్షముగా తీర్మానించెదరు.

శ్రీ G. గోపాల్ రెడ్డి
శ్రీమతి G. హిమబిందు
అడ్వకేట్స్, అనంతపురము.

## నేడు వాహనాల వేలం

**ప్రజాశక్తి-రాయదుర్గం**

వివిధ ఎక్సైజ్ కేసుల్లో పట్టుబడిన పలు వాహానాలను మంగళవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వేలం వేయనున్నట్లు ఇన్స్‌పెక్టర్ లక్ష్మన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 12 మోటార్ సైకిళ్లు, ఒక కారును ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించనున్నట్లు తెలిపారు. వేలంలో పాల్గొనాలనుకునేవారు 14న ఉదయం 9 గంటలకు తమ ఆధార్ కార్డు నకలు కాపీతో రాయదుర్గం పోలీస్ స్టేషన్ వద్ద హాజరుకావాలని కోరారు. రూ.3వేల నగదు డిపాజిట్ చేసి వేలంలో పాల్గొనాలని కోరారు.

**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,** ప్రధానశాఖ కళ్యాణదుర్గం, అనంతపురము జిల్లా.

**వాహన వేలం ప్రకటన**

ఈ క్రింది ఋణ గ్రహీతకు సంబంధించిన వాహన ఋణమును సక్రమంగా చెల్లించనందున వారు ఋణం పొందిన వాహనంను 06-12-2023వ తేదీన ఉ॥ 11:30-12:30 గం॥లకు వేలం వేయబడును.

| క్రమ నెం. | పేరు | ఊరు పేరు | వెహికల్ నెం. | వాహనం మోడల్ & కంపెనీ |
|---|---|---|---|---|
| 1. | సింబిలి నారాయణస్వామి | గంగవరం గ్రామం, బెళుగుప్ప మం॥. | AP39MA7113 | MARUTI SWIFT VXI AGS |

**వేలం జరుగు స్థలము:** స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రధానశాఖ కళ్యాణదుర్గం, అనంతపురము జిల్లా నందు వాహనము పరిశీలించు తేది 01-12-2023 నుండి 05-12-2023. ఇతర వివరాలకు సంప్రదించవలసిన సెల్ నెంబరు 6304320675, 9666681372 ను సంప్రదించండి. ఎక్కడ ఎలా ఉన్న వాహనమును అలాగే వేలం వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు రూ॥ 10,000/- నగదు రూపంలో చెల్లించవలెను. వేలంలో గెలిచినవారు అదే రోజు వేలము మొత్తములో 25% (డిపాజిట్ 10,000/- కలుపుకొని) కట్టవలెను. మిగిలిన 75% మొత్తము 15-12-2023 లోపల చెల్లించి వాహనము తీసుకోవలెను. ఇట్లు చేయనిచో ఆ వాహనముపై హక్కు కోల్పోదురు మరియు వారి అప్పటి వరకు కట్టిన మొత్తము వాపసు ఇవ్వబడదు. ఏ కారణముచూపకుండానే వేలము రద్దు చేయుటకు/వాయిదా వేయుటకు బ్రాంచ్ మేనేజరుకు అధికారం కలదు.

**గమని: వేలము మరియు ఇతర ఖర్చులు అన్నియు ఖాతాదారుని ఖాతాకే జమ చేయబడును. నోటీసు అందని వారు ఈ ప్రకటననే చివరి నోటీసుగా భావించగలరు.**

తేది: 13-11-2023 ఇట్లు: బ్రాంచ్ మేనేజర్

# 'ఆల్ మేవా' బలోపేతమే లక్ష్యం

## రాష్ట్ర సహాధ్యక్షులు వై.ఫక్రుద్దీన్

**ప్రజాశక్తి-అనంతపురం**

ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఆల్ మేవా) బలోపేతమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని ఆల్‌మేవా రాష్ట్ర సహాధ్యక్షులు వై.ఫకృద్దీన్ పిలుపునిచ్చారు. సోమవారం అనంతపురంలోని ఆల్‌మేవా కార్యాలయంలో ఉమ్మడి జిల్లాల కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సిఎం జగన్ గతంలో ఎన్నడూ లేని విధంగా రాష్ట్రస్థాయిలో ఘనంగా వేడుకలను నిర్వహించారని గుర్తు చేశారు. అంతేగాకుండా ఉర్దూ అకాడమీ కమిటీ ద్వారా ఎంపికైన ముస్లిములకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు, కవులు, రచయితలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులకు లైఫ్ టైం అచీవ్‌మెంట్ అవార్డులు, నగదు పురస్కారాలను అందజేశారన్నారు. ముస్లిం, క్రిస్టియన్ల వక్ఫ్ ఆస్తుల పరిరక్షణ, ఇమామ్, మౌజన్లకు గౌరవ వేతనం మంజూరు, ఎస్సీ ఎస్టీ బీసీలకు సమాన గౌరవంతో అర్హులైన ముస్లిం మైనార్టీలకు ప్రభుత్వ పథకాలను మంజూరు చేయడం పట్ల సిఎంకు మేవా ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిదన్నారు. ఇకపోతే ఉమ్మడి అనంతపురం జిల్లాలో సంఘం పటిష్టతకు కృషి చేయాలని కోరారు. ముఖ్యంగా ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ముస్లిం, క్రిస్టియన్, సిక్కు, ఫారసీ సమాజానికి చెందిన ఉద్యోగులను ఆల్ మైనార్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్‌లో చేర్పించి సభ్యత నమోదు చేపట్టాలని తీర్మానించారు. రానున్న మాసం డిసెంబర్ 25న నూతనంగా ఏర్పాటు కానున్న రాష్ట్రస్థాయి సంఘం ఎన్నికలకు సంబంధించి అన్నివిధాలా సంసిద్ధులు కావాలని కోరారు. మైనార్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కృషి చేయాలన్నారు. అనంతరం ఆల్ మేవా ఆధ్వర్యంలో ఉర్దూ గ్రంథాలయం , ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటుకు చర్యలు, పదో తరగతి మైనార్టీ విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్ పంపిణీ, ఉద్యోగులకు, పది, ఇంటర్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలు, ఇతర అంశాలపై చర్చించి వాటిని అమలు చేసే దిశగా ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ సమావేశంలో ఆల్‌మేవా జిల్లా అధ్యక్షులు షేక్షావలి, ప్రధాన కార్యదర్శి ఫరూక్‌అహ్మద్, నాయకులు మక్బూల్, జీలాన్ అష్రఫ్‌అలీ, ఇక్బాల్, దౌలా, బాషా, రఫీ వలి, డేవిడ్, రసూల్ , అన్వర్, మహమ్మద్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న ఆల్‌మేవా నాయకులు

# నేటి నుంచి జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

**ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్**

జిల్లా గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో నేటి నుంచి 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నారు. సోమవారం వారోత్సవాలకు సర్వం సిద్ధం చేశారు. సంస్థ కార్యాలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది, మినుగురు లైట్లు, పచ్చ తోరణాలు, ముగ్గుల జల్లి ఆకర్షనీయంగా కార్యాలయ ఆవరణాన్ని తీర్చిదిద్దారు. 14 నుంచి 20వ తదీ వరకూ నిర్వహించే వారోత్సవాల సందర్భంగా జిల్లాలోని ప్రతి మండల శాఖ గ్రంథాలయాల్లో ఘనంగా వారోత్సవాలు నిర్వహించనున్నారు. వారం రోజుల పాటు పిల్లలకు వివిధ పోటీలు నిర్వహించనున్నారు. సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. వారోత్సవాలను ప్రముఖులు, విద్యార్థిని, విద్యార్థులు హాజరై జయప్రదం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్‌ఎం.ఉమామోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు.

వారోత్సవాలకు ముస్తాబైన జిల్లాకేంద్రంలోని గ్రంథాలయం

**ఉరవకొండ :** జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్‌పర్సన్ ఎల్‌ఎం.ఉమా మోహన్‌రెడ్డి, కార్యదర్శి పి.రమ ఆదేశాల మేరకు ఉరవకొండ శాఖ గ్రంథాలయంలో నవంబర్ 14 నుంచి 20వ తేదీ వరకూ 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు గ్రంథాలయశాఖ అధికారి ప్రతాప్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 14వ తేదీ ప్రారంభ వేడుకలు, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయాల గురించి సెమినార్, 17, 18 తేదీల్లో వివిధ అంశాల్లో విద్యార్థులకు పోటీ పరీక్షలు, 19న దిశా చట్టం వంటి వాటిపై చర్చ, 20న వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ఉపాధ్యాయులు, పాఠకులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

**గుంతకల్లు :** ఈనెల 14వ తేదీ నుంచి 20వ తేదీ వరకూ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించనున్నట్లు మున్సిపల్ ఛైర్‌పర్సన్ భవాని, గ్రంథాలయ అధికారి పి.కమ్మన్న తెలిపారు. ఈమేరకు సోమవారం పట్టణంలోని గ్రంథాలయంలో ఇందుకు సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా 14న మొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, 15న పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమకాలను స్మరించడం, 17న కవి సమ్మేళనం, సెమినార్లు, 18న విద్యార్థులకు వివిధ రకాల పోటీలు, 19న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా దిశాచట్టం, మహిళా సాధికారతపై సమావేశం, 20న ముగింపు సమావేశంలో బహుమతుల ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సహ గ్రంథాలయాధికారిణి ఎం.హేమలత, రికార్డ్ అసిస్టెంట్ సి.రాము, పాఠకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**బుక్కరాయసముద్రం :** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో ఈనెల 14 నుంచి గ్రంథాలయ వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు గ్రంథాలయ అధికారి ఉన్నం విజయభాస్కర్ తెలిపారు. 14న వారోత్సవాల ప్రారంభోత్సవం, 15. పుస్తక ప్రదర్శన, 16న గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించుకోవడం, 17న విద్యార్థులకు వ్యాసరచన, క్రీడల పోటీలు, 19న దిశాచట్టంపై చర్చ, 20న డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు.

# సెపక్‌తక్రా జాతీయ పోటీలకు క్రీడాకారులు

**ప్రజాశక్తి-ఉరవకొండ**

రాష్ట్రస్థాయిలో జరిగిన సెపక్‌తక్రా క్రీడాపోటీల్లో అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు సెపక్‌తక్రా క్రీడాసంఘం జిల్లా అధ్యక్షులు సప్తగిరి మల్లికార్జున సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. విజయవాడలో జరిగిన ఏపీ స్కూల్ గేమ్స్ అండర్-14, అండర్-17, అండర్-19 విభాగాల్లో, బాలికల అండర్-19 విభాగంలో అనంతపురం జిల్లా జట్టు ఫైనల్ మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా జట్టుపైన రెండు, ఒకటి తేడాతో విజయకేతనం ఎగురవేశాయన్నారు. అండర్-17 బాలికల విభాగంలో కర్నూలు జట్టుపై, నెల్లూరు జట్టు పైన తూర్పుగోదావరి విజయనగరం ఫైనల్ మ్యాచ్‌లో పశ్చిమ గోదావరి జిల్లా గట్లపై గెలుపొందాయన్నారు. అండర్-14 ఇయర్స్ విభాగంలో 3వ స్థానం కోసం కర్నూలు జట్టుపై గెలుపొందందన్నారు. ఈ టోర్నమెంట్‌లో ప్రతిభ కనబరిచిన మానస, స్పందన, రమ్య, సురేఖ, వైష్ణవి, ఇందు, తేజ జాతీయస్థాయి పోటీ పోటీలకు ఎంపికయ్యారన్నారు. 2024 జనవరి 4 నుంచి 9వ తేదీ వరకూ బీహార్ రాష్ట్రంలోని పాట్నాలో నిర్వహించే జాతీయస్థాయి సెపక్‌తక్రా పోటీల్లో వీరు పాల్గొంటారన్నారు. రాష్ట్రస్థాయిలో జిల్లా జట్టు విజయం సాధించడం పట్ల స్కూల్ గేమ్స్ కార్యదర్శులు సుగుణమ్మ, అంజన్న, జిల్లా స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ నాగరాజు ఆయా జట్లను అభినందించారు. ప్రతిభ సాధించి మంచి పథకాలు రావడం పట్ల జిల్లా సెపక్‌తక్రా అసోసియేషన్ ఛైర్మన్ సప్తగిరి మల్లికార్జున అభినందలు తెలిపారు. అదేవిధంగా ప్రెసిడెంట్ ఎం.ఎన్ షాహిన్. క్రీడాకారులను చరవాణి ద్వారా అభినందించారు. జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు ఎక్కువమంది కేజీబీవీ వజ్రకరూరు విద్యార్థిని కావడం విశేషం. ఆయా జట్లకు మేనేజర్లుగా నాగేంద్ర, పీడీ ఎర్రిస్వామి, వన్నూరు స్వామి వ్యవహరించారు.

సెపక్‌తక్రా జాతీయ పోటీలకు ఎంపికైన క్రీడాకారులు

# అనాథలు కాదు..భావి భారతపౌరులు

## ప్రపంచ అనాథల దినోత్సవంలో పోలీసులు

**ప్రజాశక్తి-గుంతకల్లు**

ఎస్పీ కెకెఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు సమాజసేవలో భాగంగా దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని అమృత వర్షిణి బాల కళ్యాణ ఆశ్రమంలో అనాథ బాలలతో కలిసి పోలీసులు సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ నర్సింగప్ప మాట్లాడుతూ ఆశ్రమంలోని విద్యార్థులు అందరూ బాగా చదువుకుని ఉన్నత స్థాయిలో స్థిరపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టూటౌన్ సీఐ గణేష్, ఎస్ఐ నరేంద్ర, డాక్టర్ రామూర్తి, ఆశ్రమ జాయింట్ సెక్రటరీ నారాయణస్వామి, వార్డెన్ మోహన్‌నాయుడు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గుంతకల్లులో అనాథలతో కలిసి భోజనం చేస్తున్న డీఎస్పీ నర్సింగప్ప

**ఉరవకొండ :** తల్లిదండ్రులు లేని చిన్నారులు అనాథలు కాదని.. భావిభారత పౌరులు అని ఎస్ఐ వెంకటస్వామి అన్నారు. ప్రపంచ అనాథల దినోత్సవాన్ని పురస్కరించుకుని పట్టణంలోని చిన్న పిల్లల అనాథాశ్రమంలో అన్నదానం చేశారు. అనంతరం చిన్నారులకు పుస్తకాలు, పెన్నులు బహూకరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అనాథలు అంటే దేవుడు పిల్లలు అన్నారు. తల్లిదండ్రులు లేనంత మాత్రాన అనాథలు కాదన్నారు. ఇంతమంది అనాథ చిన్నారులను చేరదీసిన ఆశ్రమం వ్యవస్థాపకులు సురేష్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు.

**గుత్తి :** అనాథలు, వృద్ధులకు సేవ చేయడం ఎంతో ఆత్మ సంతృప్తి లభిస్తుందని సిఐ ఎం.వెంకటరామిరెడ్డి అన్నారు. దీపావళి పండుగను పురస్కరించుకుని సోమవారం పట్టణంలోని కొత్తూరులో ఉన్న స్వీట్ సేవియర్స్ ఛారిటబుల్ ట్రస్టుకు చెందిన వృద్ధ, అనాథాశ్రమాల్లో ఉన్న వారికి గుత్తి సీఐ ఎం.వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు. అనంతరం వృద్ధులు, అనాథలకు భోజన సౌకర్యం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సేవాగుణం కలిగి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నబిరసూల్, కానిస్టేబుళ్లు పాల్గొన్నారు.

ఉరవకొండలో అనాథ పిల్లల మధ్య కేక్ కోస్తున్న ఎస్ఐ వెంకటస్వామి

గుత్తిలో అనాథ పిల్లలకు అన్నదానం చేస్తున్న సిఐ ఎం.వెంకటరామిరెడ్డి

చలో విజయవాడ పత్రికలను పంచిపెడుతున్న రైతుసంఘం నాయకులు

## చలో విజయవాడ కరపత్రాలు పంపిణీ

**ఆత్మకూరు :** ఈనెల 15న విజయవాడలో నిర్వహించనున్న ప్రజారక్షణ భేరి బహిరంగ సభను విజయవంతం చేయాలని రైతుసంఘం నాయకులు పిలుపునిచ్చారు. ఈమేరకు సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఇందుకు సంబంధించిన గోడపత్రికలను పలువురికి పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లౌకికవాదం, ప్రజాస్వామ్య, పరిరక్షణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం విజయవాడలో బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి భారీగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం మండల కార్యదర్శి, రాము, తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానం

**పుట్లూరు :** మండల కేంద్రంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో దాతల సహకారంతో సోమవారం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు విష్ణుస్వామి, సుబ్బయ్య, కె.రామచంద్రారెడ్డి, ఆర్.ఓబులేసు, కుందు శ్రీనివాసులరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బాస్కెట్ బాల్ పోటీలకు ఉరవకొండ విద్యార్థి

**ఉరవకొండ :** జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీలకు ఉరవకొండలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన నవకిరణ్ ఎంపికైనట్లు సీనియర్ క్రీడాకారులు ఖలందర్, ఎర్రిస్వామి తెలిపారు. మూడు రోజుల క్రితం మదనపల్లిలో జరిగిన అండర్-14 విభాగంలో రాష్ట్రస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో నవ కిరణ్ అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. నవకిరణ్ డిసెంబర్‌లో ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొంటాడాని సీనియర్ క్రీడాకారులు తెలిపారు. ప్రతి సంవత్సరం ఉరవకొండ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని నవ కిరణ్ సద్వినియోగం చేసుకుని జాతీయ స్థాయికి ఎంపిక కావడం సంతోషంగా ఉందన్నారు.

బాస్కెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థితో సీనియర్ క్రీడాకారులు

## ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలి

**శింగనమల :** దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి ఆకాంక్షించారు. ఈమేరకు నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ దీపావళి నియోజకవర్గ ప్రజల జీవితాల్లో కోటి కాంతులు నింపాలని కోరుకున్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి చిహ్నంగా చీకటిని పారదోలుతూ వెలుగులు తెచ్చేందుకు, దుష్ట శక్తులపై దైవశక్తి సాధించిన విజయానికి ప్రతీకగా జరుపుకునే దీపావళి ప్రతి ఇంటా ఆనందాలు, సిరులను కురిపించాలని ఆకాంక్షించారు.

## నేటి నుంచి అఖిల భారత సహకార వారోత్సవాలు

**అనంతపురం :** నేటి నుంచి 20వ తేదీ వరకూ అఖిల భారత జాతీయ సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా సహకార అధికారులు ఎం.ప్రభాకర్‌రెడ్డి, ఆర్.కృష్ణానాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ఇటీవల సహకార సం ఘాల్లో చోటు చేసుకున్న పరిణామాలు, 15న పక్షప దేతర సహకార సంఘాల పునరుజ్జీవన, ఆర్థిక చేరిక, 16న సహకార సంఘాల డిజిటలైజేషన్ కోసం సాం కేతికతను స్వీకరించడం, అప్‌గ్రేడ్ చేయడం, 17న అభివద్ధి చెందుతున్న ప్రాంతాల్లో సహకార సంస్థల కోసం వ్యాపారాన్ని సులభతరం చేయడం, 18న పబ్లిక్, ప్రయివేట్ రంగాలతో సహకార భాగస్వామ్యాన్ని బలోపేతం చేయడం, 19న మహిళలు, యువత బలహీన వర్గాల కోసం సహకార సంఘాలు, 20న సహకార విద్య, శిక్షణ పునరుద్ధరణ వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ఎక్కడికైనా రండి.. అభివృద్ధి చూపిస్తాం.. : వైసిపి

**ప్రజాశక్తి-బెళుగుప్ప**

నియోజకవర్గంలోని ఏ గ్రామానికైనా రండి.. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను నిరూపించేందుకు సిద్ధంగా ఉన్నామని వైసిపి నాయకులు టిడిపి నాయకులకు సవాల్ విసిరారు. సోమవారం మండల కేంద్రంలోని వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వైసిపి కన్వీనర్ మచ్చన్న, నాయకులు బి.శివలింగప్ప, శ్రీనివాసులు మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు వెళ్తున్నాయన్నారు. రూ.కోట్లు వెచ్చించి ప్రతి గ్రామంలో సచివాలయాలు, ఆర్‌బికెలు, మినీ హెల్త్ క్లినిక్‌లు ఏర్పాట చేశామన్నారు. ఇవన్నీ టిడిపి నాయకులు కనిపించలేదా.. అని ప్రశ్నించారు. ఎన్నో ఎళ్లుగా రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్న తగ్గుపర్తి, రామసాగరం, దుద్దేకుంట, కోనంపల్లి, ఎర్రగుడి, నక్కలపల్లి, నర్సాపురం, ఎలగలవంక గ్రామాల ప్రజల దృష్టా తమ ప్రభుత్వంలో రోడ్లు వేయించామన్నారు. ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ నాలుగున్నరేళ్లు ఎక్కడైనా కనిపించాడా.. అని నిలదీశారు. తమ నాయకులు వై.విశ్వేశ్వర్‌రెడ్డి నిత్యం ప్రజల్లోనే తిరుగుతూ, వారి సమస్యలు తెలుసుకుని పరిష్కరించడానికి ఎంతో కృషి చేస్తున్నారని గుర్తు చేశారు. వచ్చే 2024 ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో గెలుపొంది తిరిగి జగన్ సిఎంగా, ఎమ్మెల్యేగా వై.విశ్వేశ్వరరెడ్డిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పురుషోత్తం, రాజు, రామేశ్వరరెడ్డి, కరుణాకర్, పాతన్న, తిమ్మారెడ్డి, తిప్పేస్వామినాయక్, బాబురెడ్డి, ఎర్రిస్వామి, గురుమూర్తిరెడ్డి, నరసింహారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

## నేరాలు ఘోరాలు

### కేబుల్ వైరు, పైపులు అగ్నికి ఆహుతి

**కొత్తచెరువు రూరల్ :** మండల పరిధిలోని కేశాపురం గ్రామానికి చెందిన ఇద్దరు రైతుల కేబుల్ వైరు, స్ప్రింక్లర్ పైపులు అగ్నికి ఆహుతయ్యాయి. గుర్తుతెలియని వ్యక్తులు ఎండుగడ్డికి నిప్పు పెట్టడంతో మంటలు సమీపంలోని పొలాలకు తాకాయి. దీంతో గ్రామానికి చెందిన రైతు వై.చంద్రమ్మ పొలంలో స్ప్రింక్లర్లు, పైపులు కాలిపోయాయి. ఆ పొలం పక్కనే రైతు నరేష్ బోరుకు అమర్చిన విద్యుత్ కేబుల్ వైరు పూర్తిగా కాలిపోయింది. ఆకతాయిలు చేసిన పనికి తాము నష్టపోయామని బాధిత రైతులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

### కర్నాటక పోలీసుల అదుపులో గంజాయి విక్రేతలు

**మడకశిర :** కర్నాటక ప్రాంతానికి చెందిన వ్యక్తులకు గంజాయి చేరవేస్తున్న రొళ్ల మండల పరిధిలోని గుంతకల్లు గొల్లహట్టి గ్రామానికి చెందిన కరియన్న, గుడిబండ మండలం చోళగిరి గ్రామానికి చెందిన ఎంజారప్పలను సోమవారం కర్నాటక పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కర్నాటక సరిహద్దులోని రొళ్ల, గుడిబండ ప్రాంతంలో యథేచ్ఛగా గంజాయి సాగు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ తరుణంలోనే కర్నాటకలోని తుమకూరు జిల్లా పట్టనాయకహళ్లి పట్టణ ఎస్ఐ భవిత, జమేదార్ గంగప్ప, పోలీసులు గంజాయితో సంబంధం ఉన్న వేలపైనహళ్లి గ్రామానికి చెందిన చంద్రశేఖర్‌ను అరెస్టు చేసి విచారించారు.